@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || బుధవారం 26, జూన్ 2024 || పేజీలు: 04



## ఢిల్లీలో సిఎం రేవంత్
# బిజీబిజీ..


- నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జి విచారణకు డిమాండ్
- ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రూ.693.13 కోట్లు విడుదల చేయండి
- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డాకు సిఎం రేవంత్ రెడ్డి వినతి

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూన్25:

ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ కాంగ్రెస్ పెద్దలతో పాటు, కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వాటి కోసం మంత్రులను అర్థిస్తున్నారు. ఈ క్రమంలో నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్ష నిర్వ హణలో కేంద్రం విఫ లం అయిందని మండి పడ్డారు. సీబీఐ విచార ణ సరిపోదని చెప్పారు. కోట్లాది మంది మిగతా 2లో..



# విపక్ష నేతగా రాహుల్‌గాంధీ..



## ప్రొటెం స్పీకర్‌కు సోనియా లేఖ.. ఆమోదం..

- పదేళ్ల తర్వాత.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత
- 16 రోజుల యోచన తర్వాత రాహుల్ ఓకే
- విపక్ష నేతకు కీలక పార్లమెంటరీ అధికారాలు
- ఎన్నికల కమిషనర్లు, సమాచార కమిషన్..
- సీబీఐ, విజిలెన్స్ చీఫ్ నియామకాల్లో పాత్ర

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ, జూన్ 25:

లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నియమితులయ్యారు. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హెూదా దక్కింది. మోదీని దీటుగా ఎదుర్కొనేది రాహుల్ ఒక్కడేననే అభిప్రాయంతో ఈ నెల 9న జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం కూడా విపక్ష నేత విషయంలో ఏకగ్రీవంగా తీర్మానించిన విషయం తెలిసిందే..! అయితే.. రాహుల్ మాత్రం తాను ఇంకా మిగతా 2లో..


# కొలువుదీరిన లోక్‌సభ

- తొలి రోజు 280మంది సభ్యుల ప్రమాణం పూర్తి



వివరాలు 03లో..

# నేడు బడుల బంద్: ఏబీవీపీ




వివరాలు 02లో..



# తొందరపడొద్దు..

- భవిష్యత్ బీఆర్ఎస్‌దే..
- ఎమ్మెల్యేలతో కేసీఆర్ లంచ్ మీటింగ్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్25:

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. భవిష్యత్ మనదేనని వారికి భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల మిగతా 2లో..



# డ్రగ్స్ కాలకూట విషంతో సమానం

- నిర్మూలకు ప్రభుత్వం కఠిన చర్యలు
- జలవిహార్ వద్ద ర్యాలీని ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

వివరాలు 02లో..




# నాడు చేనేతలను పట్టించుకోలేదు

- దొంగే.. దొంగ, దొంగ అన్నట్లుగా కేటీఆర్ తీరు
- చేనేతలో సంక్షోభం బీఆర్ఎస్ పుణ్యమే: తుమ్మల

2



## రాష్ట్రంలో కొత్తగా 18ఆర్ట్ కేంద్రాలు

- ఏర్పాటు బాధ్యత టీశాక్స్‌కు
- ఎయిడ్స్ బాధితులకు ఊరట

2



నేటి ఫోకస్ న్యూస్
బుధవారం 26, జూన్ 2024




# డ్రగ్స్ కాలకూట విషంతో సమానం

- నిర్మూలకు ప్రభుత్వం కఠిన చర్యలు
- జలవిహార్ వద్ద ర్యాలీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూన్25:** రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ఏ స్థాయిలో అయినా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో జలవిహార్ వద్ద డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం విషప్రయోగం లాంటిది.. ఇది అత్యంత ప్రమాదకరం. కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘ విద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తెలిసీ తెలియని వయసులో వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు దేశద్రోహులు చేస్తున్న ప్రయత్నంగానూ దీన్ని చూడొచ్చని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనపైనే ఉంది. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరోకు ఎంత బడ్జెట్ అయినా కేటాయిస్తాం. వాటి వినియోగం, రవాణా లేకుండా చేయాల్సిన బాధ్యత ఆ అధికారులదే. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా ప్రజల నుంచి కూడా సహకారం అందాలి. డ్రగ్స్ సరఫరా చేసేవారు ఎక్కడున్నా అరెస్ట్ చేసే శక్తి సామర్థ్యాలు పోలీసు వ్యవస్థకు ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చే వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు వేయాలి. కొత్త వ్యక్తులపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలి. తాత్కాలిక సంతోషాలకు విద్యార్థులు బలి కావొద్దు. వారు అడ్డదారులు తొక్కితే కుటుంబంతో పాటు సమాజం మొత్తం బాధపడాల్సి ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో సిఎస్ శాంతికుమారి, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు బడుల బంద్: ఏబీవీపీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, జూన్ 25:** ఏబీవీపీ రాష్ట్ర శాఖ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర శాఖ నాయకుడు జీవన్ తెలిపారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. మరోవైపు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యల విషయంలో ప్రభుత్వం తీరును నిరసిస్తూ జూన్ 26వ తేదీన బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలియజేశారు.

## వెంకయ్యతో ప్రధాని మోడీ భేటీ..

– ఇరువురి మధ్య జాతీయ ప్రయోజనాలపై చర్చ

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ–జూన్25:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో సమావేశమయ్యారు. మంగళవారం ఢిల్లీలోని త్యాగరాజ్ మార్గ్‌లోని వెంకయ్య నాయుడు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ ప్రయోజనాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. వీరిద్దరి భేటీపై మోడీ ట్వీట్ చేశారు. తాను వెంకయ్య నాయుడును కలిశానని, ఆయనతో దశాబ్దాలుగా పని చేసే అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. భారతదేశ పురోగతి పట్ల ఆయన వివేకం, అభిరుచిని ఎప్పుడూ ప్రశంసించానని అన్నారు. అలాగే మోడీ తన నివాసానికి వచ్చి కలిశారని, భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీకి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాని వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సందర్భంగా మా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నాము. నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే సంవత్సరాలలో భారత్ మరింత ప్రకాశిస్తుందని, సరి కొత్త శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.



# విపక్ష నేతగా రాహుల్

(మొదటి పేజీ తరువాయి..)

ఆలోచించుకోవాల్సి ఉందని అప్పట్లో వ్యాఖ్యానించారు. బుధవారం జరగనున్న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక విషయంలోనూ.. ప్రతిపక్షాలకు డిప్యూటీ స్పీకర్ పదవిని కేటాయించాలనే సంప్రదాయం అంశంలోనూ మోదీని రాహుల్ దీటుగా ఎదుర్కోగలరని మంగళవారం రాత్రి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఇంట్లో జరిగిన విపక్ష కూటమి సమావేశం పునరుద్ఘాటించింది. దీంతో.. ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండేందుకు రాహుల్ తన ఆమోదాన్ని ప్రకటించారు. ఆ వెంటనే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రొటెం స్పీకర్ భర్తృహరికి రాహుల్‌ను తమ పార్టీ తరఫున ప్రధాన ప్రతిపక్ష నేతగా పేర్కొంటూ లేఖ రాశారు. గడిచిన పదేళ్లుగా లోక్‌సభలో విపక్ష నేత హోదా ఖాళీగా ఉంది. ఏదైనా పార్టీ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష హోదాను పొందాలంటే.. మొత్తం సీట్లలో 10% స్థానాల్లో గెలిచి ఉండాలి. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లున్నాయి. అంటే.. ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే 54 సీట్లు తప్పనిసరి. 2014 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ ప్రభంజనంతో.. కాంగ్రెస్ 44 సీట్లతో సరిపెట్టుకుంది. 2019లో కూడా కాంగ్రెస్ పార్టీ 52 స్థానాలను దక్కించుకోగా.. ప్రధాన ప్రతిపక్ష హోదాకు రెండు సీట్లు తక్కువయ్యాయి. ఈ సారి 99 మంది ఎంపీలుండడంతో.. కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది.

### రాహుల్‌పై గురుతర బాధ్యత..!

లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతకు ప్రత్యేక సభాహక్కులుంటాయి. లోక్‌సభలో సభ్యులకు సీట్లు, గదుల కేటాయింపులు, అధికారిక పత్రాల సరఫరా, పార్లమెంటరీ కమిటీల నియామకం, సభ రోజువారీ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తారు. సీబీఐ చీఫ్, చీఫ్ విజిలెన్స్ కమిషనర్, కేంద్ర సమాచార హక్కు కమిషనర్, ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకానికి సంబంధించిన ప్యానెళ్లలోనూ ప్రధాన ప్రతిపక్ష నేత సభ్యుడిగా ఉంటారు. వీటితోపాటు.. లోక్‌సభలో ప్రజల గళాన్ని వినిపించే అవకాశం విపక్ష నేతకు ఎక్కువగా ఉంటుంది. "జోడో యాత్రల సందర్భంగా రాహుల్ అనేక వర్గాలను కలిశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూడా నిరుద్యోగిత, ధరల పెరుగుదల, మహిళా సమానత్వం, సామాజిక న్యాయంపై హామీలు ఇచ్చింది. ఈ అంశాలపై పార్లమెంట్‌లో గళమెత్తాల్సిన అవరముంది. అది రాహుల్ వల్లే సాధ్యం. ఎన్నికల ప్రచారంలోనూ మోదీని రాహుల్ దీటుగా ఎదుర్కొన్నారు" అని కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీబిజీ..

(మొదటి పేజీ తరువాయి..)





విద్యార్థు ల భవితవ్యానికి సంబంధించిన అంశం, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మరోవైపు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆహ్వానించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు. ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ అధ్యక్ష ఎంపిక, తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. సాయంత్రం హైదరాబాద్ తిరిగి రానున్నారని సమాచారం. తన రాజకీయ జన్మ మొదలైంది కాంగ్రెస్‌తోనే, చివరకు ముగిసేది కాంగ్రెస్‌లోనే అని ఎమ్మెల్యే పోచారం ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరా, పదేళ్లు కేసీఆర్ నాయకత్వంలో పనిచేశానని అన్నారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆరునెలలుగా పరిపాలనను గమనిస్తున్నా, అంకితభావంతో రేవంత్ నడుపుతున్నారని వివరించారు. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. రైతులకు మంచి జరగాలనే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తాను, తన అనుచరులు మొత్తం కాంగ్రెస్‌లో చేరారు అని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే మంత్రివర్గ విస్తరణలో పోచారంకు స్థానం ఉందంటూ ప్రచారం సాగుతోంది.

### ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రూ.693.13 కోట్లు విడుదల చేయండి

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ–జూన్25:** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని మంగళవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైద్యారోగ్య రంగంపై తెలంగాణ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర మంత్రికి వివరించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనలన్నింటిని తాము ఈ ఏడాది జనవరి నుంచి అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి నడ్డాకు తెలియజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగానూ 5,159 బస్తీ దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు) సమర్థంగా నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రి నడ్డాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్‌హెచ్‌ఎం 2023–24 మూడు, నాలుగు త్రైమాసికాల నిధులు రూ.323.73 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, 024–25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.138 కోట్లు మంజూరు చేయాల్సి ఉందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఎన్‌హెచ్‌ఎం కింద చేపట్టిన మౌలిక వసతులు, నిర్వహణ కాంపోనెంట్ కింద 2023–2024 సంవత్సరానికి సంబంధించి రావల్సిన రూ.231.40 కోట్లు తక్షణమే రీయింబర్స్ చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్ ఎంకు సంబంధించి కేంద్రం నుంచి రావల్సిన నిధులు ఆలస్యం కావడంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుంచి రావల్సిన వాటా మొత్తాన్ని 2023, అక్టోబరు నుంచి తామే విడుదల చేస్తున్నామని కేంద్ర మంత్రి నడ్డా దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ము ఖ్యమంత్రి వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి ఉన్నారు.

## నాడు చేనేతలను పట్టించుకోలేదు

**నేటి ఫోకస్ న్యూస్, ద హైదరాబాద్, జూన్ 25:** "మాజీ మంత్రి కేటీఆర్.. ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖ చూస్తుంటే దొంగే.. దొంగ దొంగ అన్నట్లు ఉంది, గత పదేళ్లలో చేనేత రంగాన్ని అన్నిస్థాయిల్లో అస్తవ్యస్తంచేసి, సొంత లాభాలకు వాడుకుని ఇప్పుడు లేఖ పేరిట రాజకీయం చేయడం విడ్డూరం" అని వ్యవసాయ, మార్కెటింగ్, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు దీర్ఘకాలిక లబ్ధి చేకూరే పథకాల కోసం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 2018లో పవర్ లూమ్ కార్మికులకు ఇన్‌పుట్ సబ్సిడీ లింక్డ్ వేతనాల పరిహార పథకం (10% యార్న్ సబ్సిడీ) ప్రవేశపెట్టి నిధులు విడుదల చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యార్న్ సబ్సిడీకి టెస్కో నుంచి రూ.33.23 కోట్లు విడుదల చేసిందన్నారు. మరమగ్గాలు, చేనేత మగ్గాల ఆధునికీకరణకు బీసీ సంక్షేమశాఖ శాఖ నుంచి 2024–25 సంవత్సరానికి కేటాయించిన రూ.400 కోట్ల బడ్జెట్ వినియోగించుకునేందుకు



సీఎం రేవంత్‌రెడ్డి అంగీకరించినట్లు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి సుమారు రూ.255.27 కోట్ల విలువైన ఆర్డర్లు టెస్కోకు వచ్చినట్లు తెలిపారు. 2023లో బతుకమ్మ చీరల పథకం కింద టెస్కోకు రూ.351.52 కోట్లు చెల్లించలేదన్నారు. ఈ బకాయిల్లో రూ. 100 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసినట్లు తుమ్మల వివరించారు. జనవరి 2024 నుంచి ఇప్పటి వరకు సిరిసిల్లలో ఆత్మహత్య చేసుకున్న 6 మంది చేనేత కార్మికుల ఆత్మహత్యలపై విచారణ జరిపి అర్హులైన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లించటానికి చర్యలు తీసుకుంటున్నట్లు తుమ్మల తెలిపారు.



## తొందరపడొద్దు..

(మొదటి పేజీ తరువాయి..)

ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి లంచ్ చేసిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనే జరిగాయని.. అయినా మనం భయపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు. రేపట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు.

# కొలువుదీరిన లోక్‌సభ..

- కొత్త పార్లమెంటు భవనంలో వేడుకగా కార్యక్రమం
- తొలి రోజు 280మంది సభ్యుల ప్రమాణం పూర్తి
- విపక్షాల నిరసన సెగ.. నీట్‌పై నినాదాల హోరు
- మోదీ ప్రమాణం వేళ రాజ్యాంగం చూపిన రాహుల్
- ప్రొటెం స్పీకర్ ప్యానల్‌లోని ముగ్గురి వాకౌట్
- భర్తృహరి నియామకాన్ని నిరసిస్తూ నిర్ణయం
- కిషన్‌రెడ్డి, సంజయ్, రామ్మోహన్, పెమ్మసాని సహా మాతృభాషలో 17 మంది ఎంపీల ప్రమాణం
- నేడు 264 మంది ఎంపీల ప్రమాణం

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ, జూన్ 24:** పార్లమెంట్ కొత్త భవనంలో 18వ లోక్‌సభ కొలువుదీరింది. ఈ భవనంలో లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం జరగడం ఇదే తొలిసారి. తొలుత ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభ లోపలికి వచ్చేటప్పుడు సభ్యులు నిలబడి కరతాళ ధ్వనులతో ఆహ్వానించారు. మోదీ అందరికీ అభివాదం చేస్తూ లోనికి చేరుకున్నారు. ఆ తర్వాత లోక్‌సభ సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించారు. తొలుత లోక్‌సభ ప్యానెల్ చైర్‌పర్సన్లుగా రాధామోహన్ సింగ్, ఫగ్గన్ సింగ్ కులస్తే ప్రమాణం చేశారు. ఉదయం 11.07 నిమిషాలకు నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఆ తర్వాత వరుసగా రాజ్‌నాథ్ సింగ్, అమిత్‌షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్, హెచ్‌డీ కుమారస్వామి, పీయూష్ గోయల్, ధర్మేంద్రప్రధాన్, జితిన్ రామ్ మాంఝీతోపాటు మిగిలిన కేంద్ర మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. 12.02 నిమిషాల వరకు కేంద్ర మంత్రులు, ఆ తర్వాత సహాయ మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

### నేడు 264 మంది ప్రమాణం..

లోక్‌సభలో 543 మంది సభ్యులుండగా తొలిరోజు 280 మంది ప్రమాణం చేశారు. మిగతా సభ్యులు మంగళవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది ఎంపీలు మొదటిరోజే ప్రమాణ స్వీకారం చేయగా, తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా.. మిగతా వారు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఆ పార్టీ కీలక నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం జరగనుంది. అదేవిధంగా.. కేరళలోని వయనాడ్ లోక్‌సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. దీంతో లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ బలం 99కి తగ్గింది.

## రాష్ట్రంలో కొత్తగా 18 ఆర్ట్ కేంద్రాలు

**నేటి ఫోకస్ న్యూస్: హైదరాబాద్, జూన్ 25:** ఎయిడ్స్ బాధితులకు వైద్యం కోసం రాష్ట్రంలో కొత్తగా 16 జిల్లాల్లో 18 చోట్ల యాంటీ రిట్రోవై రల్ థెరపీ(ఆర్ట్) కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ బాధ్యతలను తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ(టీశాక్స్)కి అప్పగించారు. ములుగు, గద్వాల, వనస్థలిపురంలోని ఏరియా ఆస్పత్రులు, మెదక్, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆస్పత్రులతో పాటు హన్మకొండ క్షయ ఆస్పత్రిలో ఈ ఆర్ట్ కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయబోతున్నారు. వీటితో పాటు మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, భువనగిరి ఎయిమ్స్, నాగర్ కర్నూల్, వనపర్తి, సిరిసిల్ల, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాలలోని మెడికల్ కాలేజీల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్(న్యాకో) గణాంకాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాల్లో 26 ఆర్ట్ కేంద్రాలున్నాయి. కాగా, తెలంగాణలో 1.05 లక్షల మంది ఎయిడ్స్ బాధితులున్నట్లు న్యాకో లెక్కలు చెబుతున్నాయి. గతేడాది కొత్తగా పదివేలకు పైగా కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా, ప్రతీ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో తప్పనిసరిగా ఆర్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) తాజాగా అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. మన రాష్ట్రంలో మొత్తం 28 ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఉండగా.. ఇప్పటికే అపోలో, మల్లారెడ్డి సహా ఐదు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఆర్ట్ కేంద్రాలున్నాయి.





# బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ నేత శాంసన్ రాజు

- 2వ వార్డులో శాంసన్ రాజుతో కలిసి పాదయాత్ర చేపట్టిన ఎమ్మెల్యే శ్రీ గణేష్.
- వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందిస్తున్న శాంసన్ రాజు
- తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు
- కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 25:**

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ నియోజకవర్గన్ని ఏం అభివృద్ధి చేశావని రామకృష్ణ పై, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాంసన్ రాజు ఫౌండేషన్ చైర్మన్ శాంసన్ రాజు ఫైర్ అయ్యారు. మంగళవారం నాడు రెండోవ వార్డులో శాంసన్ రాజు తో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు ఓపెన్ నాలా, డ్రైనేజ్ సమస్య, నీటి సమస్య, వీధి దీపాల సమస్య ఉంది అని ఎమ్మెల్యేకు చెప్పడంతో, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, స్థానికుల మధ్యలోనే ఉండి సంబంధిత అధికారులకు ఫోన్ కాల్ చేసి 2వ వార్డులో ఉన్న దీర్ఘకాలిక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పాదయాత్ర అనంతరం శాంసన్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ నియోజకవర్గానికి ప్రతిరోజు మంచినీళ్లు రావడానికి అధికారులతో చర్చలు జరిపారని తెలుసుకొని, బోర్డు నామినేటెడ్ సభ్యుడు నీళ్లపై పోరాటం చేస్తాం అని చెప్పడం సిగ్గుచేటు అని, శాంసన్ రాజు రామకృష్ణ పై విరిచికుపడ్డారు. గత పది సంవత్సరాల నుండి కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి కాకపోవడానికి బిజెపి పార్టీనే కారణమని శాంసన్ రాజు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సంద్రపాటి నాగరాజు, నాగేష్ యాదవ్, టీఎమ్మార్పీఎస్ నాయకుడు ఇటుక గోపి, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్య ఉందంటే చాలు పరిష్కరించడమే లక్ష్యం: జంపన ప్రతాప్





- బోయిన్‌పల్లిలో వివిధ బస్తీలలో బోర్లకు మరమ్మతులు
- కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

జంపన ప్రతాప్..

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 25:**

సమస్య ఎక్కడ ఉన్న తన దృష్టికి వస్తే తక్షణమే పరిష్కరిస్తారని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ఒకటో వార్డులోని బాపూజీ నగర్, కంసరి బజార్ లో నిరుపయోగంగా ఉన్న బోర్ వేల్ లకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మంగళవారం మరమ్మ తులు చేయించారు. నిరుపయోగంగా ఉన్న బోర్లకు మరమ్మతులు చేయించాలని స్థానికులు జంపన ప్రతాప్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన కంటోన్మెం ట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, బోర్ల నిర్వహణ అధికారి శ్రావణ్ ల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించారు. రెండు బోర్లకు పైప్ లైన్లను అనుసంధానం చేసి ప్రతి ఇంటికి బోర్వెల్ నీటిని అందించేలా చర్యలు తీసుకున్నట్లు జంపన్న ప్రతాప్ వివరించారు. కంటోన్మెంట్ లోని బస్తీలలో ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు అలాగే కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయకుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జంపన్న ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అజిత్ కళ్యాణ్, కంపెల్లి శ్రీకాంత్, మైనారిటీ నాయకుడు సిరాజ్, స్థానిక నేతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా యశ్వంత్

- యశ్వంత్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 25:**

తెలంగాణ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా ఎన్నికైన, న్యాయవాది యశ్వంత్ ను అభినందిస్తున్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్. బాధ్యతలు తీసుకున్న అనంతరం శ్రీ గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన యశ్వంత్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... న్యాయవాదిగా ఉంటూ ప్రజా సేవ చేస్తు, ప్రజా నాయకుడిగా ఉన్న యశ్వంత్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా ఎన్నికైనందున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల డిమాండ్లను పరిష్కరించాలి

## - రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 25:**

నల్లగొండ జిల్లా డీ.పీ.ఆర్.ఓని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తెలంగాణ కళావేదిక తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎజెండా పత్రాన్ని డీ.పీ.ఆర్.ఓ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కళా వేదిక నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు గా పందిరి సైదులు, జిల్లా అధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొనడం జరిగింది.





# భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థికి నగదు బహుమతి అందజేత

## - యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భాగం ఫౌండేషన్ చైర్మన్ భాగం రాకేష్‌కి పలువురు ప్రశంసలు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 25:**

పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి మంగళవారం భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు.మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన వేమా అరవింద్, చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ,2023-24 విద్యా సంవత్సరానికి గానూ జిల్లా పరిషత్ పాఠశాలల 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ ర్యాంకు సాధించాడు.అతని ప్రతిభను ప్రోత్సహిస్తూ భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ పున్నం చందర్,ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ చేతుల మీదుగా విద్యార్థికి రూ 5వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ క్రమశిక్షణ సంకల్ప బలంతో విద్యార్థులు సులభంగా లక్ష్యాన్ని చేదించవచ్చన్నారు.విద్యార్థికి అభినందనలు తెలిపారు.చదువులలో రాణిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహాన్నిస్తున్న భాగం సేవ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.వారి సేవా నిరతికి. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భాగం రాకేష్ కి అభినందనలు తెలిపారు. చదువులలో రాణిస్తున్న విద్యార్థులను, సామాజికపరమైన సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మరింత ముందుకు రావాలని కోరారు.



# చొప్పకట్లపాలెం గ్రామ శివాలయంకు నైవేద్యానికి లక్ష విరాళం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు జూన్ 25:**

బోనకల్ పరిధిలోని చొప్పకట్లపాలెంకి చెందిన శ్రీ మలినాథ మహా నాగ శివాలయం కు నిత్య నైవేద్యం కొరకు రూ లక్ష విరాళమును ఆ గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాదులో నివసిస్తున్న మండేపూడి వెంకటేశ్వర్లు-కస్తూరి దంపతులు వారి కుమారుడు కోడలు శివ కళ్యాణ్- లలిత దంపతులు వారి కూతుర్లు హాసిక, కేయ ల చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. మండేపూడి వెంకటేశ్వర్లు పురాతన శివాలయ పునర్నిర్మాణంలో విశేష కృషి చేశారు. ఆలయ నిర్మాణ సమయంలో మలినాథ మహా నాగ శివాలయం కు చైర్మన్ గా పనిచేశారు. ఈ శివాలయం కు దేవాదాయ శాఖ నుండి 25 లక్షలు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారు. గతంలో కూడా ఆలయాభివృద్ధికి 1.25 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారావు,బోయిన్పల్లి వెంకటేశ్వర్లు,తాళ్లూరి రామారావు, మేక వెలాద్రి తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ ప్రాంతానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

- వివిధ సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందించిన శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 25:**

కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సచివాలయంలో మంత్రిని కలిసిన అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... గత పాలకులు నిర్లక్ష్యం వల్ల కంటోన్మెంటు అభివృద్ధికి నోచుకోలేదని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరడం జరిగిందని, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.




# పాత్రల సృష్టితో నాగ్ మాయ

## కల్కి పాత్రల చిత్రీకరణపై సర్వత్రా ఆసక్తి




ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' విడుదలకు సిద్ధం అయిన వేళ సర్వత్రా ఇప్పుడు ఈ చిత్ర విశేషాలపైనే చర్చ సాగుతోంది.. అమితాబ్ బచ్చన్, దీపిక పదుకొణె, కమల్‌హాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్ని కార్యక్రమా లు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ క్రమంలో 'కల్కి'లోని కీలక పాత్రలు వేటి పాత్రిపదిక గా తీసుకుని నాగ్ అశ్విన్ డిజై న్ చేసుకుని ఉంటారన్న ఆసక్తి నెలకొంది. శ్రీమహా విష్ణు వు పదో అవతారం 'కల్కి'గా అవతరించే ఇతివృత్తాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రంగా తీర్చిదిద్దారు. కల్కి అవతరించడా నికి ముందు అంటే, 2898 ఏడీలో జరిగే పరిణామాలతో ఫిక్షనల్ కథ గా ఈ చిత్రం సాగుతుంది. ఈ కథకు మహాభారతంలో అశ్వత్థామ పాత్రను కలుపుతూ డిజైన్ చేసుకున్నారు. భారతంలో అత్యంత శక్తిమంతమైన పాత్ర అశ్వత్థామ. దీనిని బాలీవుడ్ లెజెండ్ అమి తాబ్ బచ్చన్ పోషిస్తున్నారు. నుదుటున మణితో పుట్టిన ఆయనకు ఆకలి దప్పులు, మరణం లేవు. ఉత్తర గర్భాన్ని విచ్ఛిత్తి చేసిన కారణంగా కృష్ణుడి శాపం ఇవ్వడం తో శారీరక రోగా లతో బాధపడుతూ కలి యుగాంతం వర కూ జీవించాల్సి వస్తుంది. అయితే, 'కల్కి' అవతార ఆవిర్భావానికి అశ్వత్థామ సాయం ఏంటనేది ఆసక్తిగా చూపించనున్నారు. గర్భిణి అయిన దీపిక పదుకొణె పాత్రను కాపాడటం కోసం అశ్వత్థామ పోరాటం చేస్తున్నాడన్నది ప్రచార చిత్రాల ద్వారా అర్థమవుతోంది. ప్రభాస్ ఇందులో భైరవ అనే బౌంటీ హంటర్ పాత్రలో నటిస్తున్నా రు. ఈ పాత్ర ను కూడా పురాణాల నుంచి తీసుకుని డిజైన్ చేసుకున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. భైరవుడు అంటే శివుడి అంశ. ఆయన ఆవిర్భావం కూడా విచిత్రంగా ఉంటుంది. పరమ శివుడికి ఐదు ముఖాలు (తత్పురుష, అఘోర, సద్యోజాత, వామదేవ, ఈశాన) ఉంటా యి. బ్రహ్మ దేవుడికి కూడా ఒక ప్పుడు ఐదు ముఖాలు ఉండేవి. శివుడి మాదిరి గానే తనకూ ఐదు తలలు ఉన్నా యని, తాను పరబ్రహ్మంతో సమానమని ఎవరినీ లెక్క చేయకుండా గర్వం తలలకెక్కి అ హంకరించాడు. ఒకరోజు నిండు సభలో పరమశివుడిని తన కాళ్లకు నమస్కారం చేయమని అడిగాడు. అప్పుడు శివుడి అంశ నుంచి ఆయనలా ఉండే భైరవుడు పుట్టి, బ్రహ్మ ఐదో తలను తన చేతి వేళ్ల తో గిల్లేశాడు. ఆ గిల్లేసిన తల భైరవుడి చేతికి అంటుకుంది. దానిని వదిలించుకునేందు కు లోకాలన్నీ తిరిగినా సాధ్యం కాలేదు. చివరకు శ్రీమహావిష్ణువు సూచన మేరకు కాశీకి రాగానే చేతికి అంటుకున్న తల కిందపడి ముక్కలైంది. ప్రత్యక్ష మైన కాశీ విశ్వనాథుడు భైరవుడిని ఆ క్షేత్రానికి పాల కుడిగా చేశాడు. ఇప్పటి వరకూ విడుదలైన ప్రచార చిత్రాలు, యానిమేషన్ సిరీస్ చూస్తే భైరవకు కాశీ అనుపానులు మొత్తం తెలుసు.








## వార్-2 మూవీపై భారీ అంచనాలు




టాలీవుడ్, బాలీవుడ్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి వార్2. అయా న్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో గ్లోబల్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వార్ 2 ÷-లక్లైమాక్స్‌లో తారక్, హృతిక్ రోషన్ మధ్య స్టన్నింగ్ ఫైట్ సీక్వెన్స్ ఉం టుందని ట్ మాస్టర్ అనల్ అరసు ఇప్పటికే ఓ అప్‌డేట్ ఇచ్చి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతుండగా.. తాజాగా మరో ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది.వార్ 2 సినిమాకే హైలెట్‌గా నిలిచే ఓ సీన్ ఉందట. ఇంతకీ అదేం టో తెలుసా..? హృతిక్ రోషన్, తారక్ మధ్య వచ్చే హై స్పీడ్ బోట్ ఛేజ్ సీక్వెన్స్. భారత సినీ చరిత్రలో ఇదివరకెన్నడూ చూడని విధంగా.. మరణ మృదంగం వాయిస్తున్నట్టుగా ఒళ్లు గగుర్పొడిచేలా ఈ యాక్షన్ సన్నివేశం ఉండబో తుందని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్ గా మారింది. ఇటీవలే ఆరు రోజుల పాటు ఈ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్టు సమాచారం. అయాన్ ముఖర్జీ టీం ఇప్పటికే లాంఛ్ చేసిన వార్2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. వార్ 2 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడు దల కానుంది. జఖీఈ ÷ూ జనితిలసబలో ఇప్ప టికే వచ్చిన ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వా ర్, పఠాన్, టైగర్ 3 సినిమాలు బిగెస్ట్ హిట్‌గా నిలిచాయి. వీటి తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.




## మళ్లీ పోలీస్ ఆఫీసర్‌గా విజయశాంతి

నందమూరి కళ్యాణ్‌రామ్ కథానాయ కుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటు న్నది. ఈ మూవీలో అలనాటి స్టార్ హీరోయిన్ విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. వైజయంతీ ఐపీఎస్‌గా ఆమె ఇందులో కనిపించనున్నారు. సోమవారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 'వైజయంతి ఐపీఎస్.. తను పట్టుకుంటే పోలీస్ తుపాకీకి ధైర్యం వస్తుంది.. వేసుకుంటే యూనిఫాంకు పౌరుషం వస్తుంది.. తనే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్ రామ్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సయీ మంజ్రేకర్ కథానాయిక




## రాజమౌళి, మహేశ్ కాంబో..

### త్వరలో పట్టాలెక్కనుంది: కీరవాణి

మహేశ్ బాబు- రాజమౌళి కాంబోలో తెరకెక్కనున్న 'ఎస్ఎస్ఎంబీ 29' చిత్రానికి సంబంధించిన ఏ వార్త బయటకు వచ్చినా విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ సినిమా ఎప్పుడు ప్రారంభం అవుతోందా? అని అటు మహేష్, ఇటు, రాజమౌళి ఫ్యాన్ ఆతురతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు కీరవాణి ఓ అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ఇప్పటి వరకూ ఈ సినిమా సంగీత పనులు మొదలుపెట్టలేదు. ఈ వారమే స్టోరీ లాక్ అయింది. టెస్ట్ షూట్స్ జరుగుతున్నాయి. జులై లేదా ఆగస్టులో మ్యూజిక్ వర్క్ మొదలుపెడతా' అని అన్నారు. ప్రస్తు తం చిరంజీవి హీరోగా నటిస్తున్న 'విశ్వంభర' చిత్రానికి సంగీ తం అందిస్తున్న కీరవాణి తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలు చెప్పారు. ఇక మహేశ్, రాజమౌళి కలిసి సినిమా చేస్తున్నారనే విషయం తెలిసిన క్షణం నుంచే అభిమానుల్లో అంచనాలు మొదలయ్యాయి.. ప్రపంచాన్ని చుట్టి వచ్చే సాహసికుడి కథ కావడం, అందులో మహేశ్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కనిపిస్తారనే టాక్ రావడంతో మరింత ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మహేష్‌పై ఎనిమిది రకాల లుక్ టెస్ట్‌లు జరిగాయి. అందులో ఏదో ఒక లుక్ నైల్ చేస్తారని టాక్. అలాగే థాయ్‌ల్యాండ్‌లో స్కేటింగ్ తదితర శిక్షలు తీసు కొచ్చారు మహేశ. కె.ఎల్ నారాయణ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

